13342

శ్రీరస్తు.

రా ఘ వ శ త క ము.

ఉత్పలచంపకములు.

౧. వరనీపదాబ్జములు చిత్తమునందిడిభక్తిసల్పుచున్ । గావుమటంచు
సచును గట్టిగనమ్మితటంచుమ్రొక్కుచున్ । యేవిధినైననీకరుణ
ప్పుడుగల్గునొగల్గకుండునో । దైవమనన్నుఁబ్రోవుమని దాస్యముఁ
సిదనీకురాఘవా ॥ ౧ ॥

రతియేకదంతులను బ్రస్తుతిజేసిదురంతఘోరసం । సారమహాబ్ధిదాఁ
టుటకు సార్థకమైవిలసిల్లునట్లుగాఁ । గోరినుతించెదన్ హరినిఁ గోమల
దేహ[illegible]విరాజమానునిన్ । శ్రీరమణీమనోహరుని క్షీరపయోధినివాసురా
[illegible]వా ॥ ౨ ॥

చ॥ చదువఁగలేదుకావ్యములు సజ్జనగోష్ఠినిజేరలేమనీ । పదకమలంబజస్ర
మునుభావములందిడిసంతసింపుచున్ । సదమలభక్తినొప్పమునిసత్తము
లంగనిమ్రొక్కలేదునా । కొదువలుదీరనిన్నుమదిఁగొల్చెదఁబ్రోవుము
నన్నురాఘవా ॥ ౩ ॥

చ॥ తనువుయనిత్యమంచుహరి దాస్యముజేసిసుఖింతమంచునా । మనమున
నెంచలేకగొఱమాలినవారలసేవఁజేయుచున్ । దినము[illegible]చ్చుకొంటి
కడుదీర్ఘపుకాలమువ్యర్థమాయనే । జననమునొందినందుకిఁకసార్థకమె
ట్టులఁగల్గురాఘవా ॥ ౪ ॥

ఉ॥ ఏమనిసన్నుతించెదను నింతటిమున్నెకవీంద్రులందఱున్ । బ్రేమను
సత్కృతుల్ నెఱపిప్రీతిజనింపఁగనిన్నుఁబాడినీ । ధామముజేరిపోయిరట
దాశరథేయెటువంటిపుణ్యులో । తామరసాక్షనన్నటుల ధన్యునిఁజే
యుమునీవురాఘవా ॥ ౫ ॥

॥ ఆయువు స్వల్పమంచు మదినందఱెఱింగియు నిన్నుఁ గానరే । హేయము
టంచు నెన్నకను నెంతటికైనఁ దెగించి కూటికై । బాయని దుష్టసేవలకుఁ
బాల్పడి దుఃఖితులౌచు నీమహా। మాయను దాఁటఁ జాలకను మానవకోటిచ
రించు రాఘవా ॥ ౬ ॥

ఉ॥ తామరసాక్ష నాకలుష తాపమడంపను వేఱెలేదు నీ । నామసుధారసం
బెతగు నమ్మకమైన ఘనౌషధంబు శ్రీ। రామ యటంచు నే నెపుడు రమ్యతరం
బుగఁ బల్కునట్టుల । న్నీమహనీయ సత్కృపను నిర్మలచిత్తము నొసంగు రా
ఘవా ॥ ౭ ॥

ఉ॥ మానసమెప్పుడున్ గలుషమార్గమె చింతనసేయు నీపద । ధ్యానము జేసి
నిన్నుఁ గని ధన్యతఁ జెందఁ గఁ గోరదయ్య శ్రీ । మానిని చిత్తచోర యువిమా
న్పుట కెద్దియుపాయమయ్యెనా । మానసమందు నిల్పి ననుమన్నన సేయుఁ
గదయ్య రాఘవా ॥ ౮ ॥

ఉ॥ కావుమటంచు నిన్నుఁ గల కాలము వేడిన బల్కవేమి నీ । భావమెఱుఁ
జాలనను బాముల బెట్టకు దీనరక్షకా । భావజకోటివేష భవభంగ దయా
ర్ణవ చక్రపాణి నా । భావము నీపదద్వయముఁ బాయదు యెప్పటికైన రా
ఘవా ॥ ౯ ॥

ఉ॥ భాసురమైన నీకృపకుఁ బాత్రుఁడనౌదునొ కానొ యెట్లకో । శ్రీసతివం
ద్య నీ [illegible] సేవయొసంగినఁ జాలు ధన్యుఁడన్ । మోసపువృత్తులందగిలి మూ
ర్ఖులసఖ్యము జేసి యక్కటా । దోసపుఁ గార్యముల్ నెఱపి దుఃఖములొం
దఁగ నేర రాఘవా ॥ ౧౦ ॥

ఉ॥ సుందరమైన పుత్రులును శోభిలుచుండెడు ధర్మపత్నియున్ । గందువలే
నిభాగ్యమును గల్గిన నేమి ఫలంబు నిన్ను సా । నందముతోడ నిత్యమును న
మ్మి భజింపఁగ నేరకున్నఁగో । యిందిరమేశ కృష్ణ కను వేడ్కనుబ్రోవుము
నను రాఘవా ॥ ౧౧ ॥

ఉ॥ పావనమైననీకథలు భక్తులకబ్బును గాక మర్మతుల్ । భావమునందుఁ జే
ర్చితగఁబల్కఁటకబ్బునె కోటిజన్మముల్ । చావునుపుట్టుకల్ గలిగి సం
సృతిలోఁబడియుందురయ్యనీ । పావనదివ్యనామమునుబల్కనటుల్
కృపఁజూపురాఘవా ॥ ౧౨ ॥

ఉ॥ అంగజకోటిమోహన శుభాంగ భవత్పదపద్మయుగ్మముల్ । మంగళ
మొప్పనాహృదయమందిరసౌధములోనఁ జేర్చిని । స్సంగమనంబుతోడ
హరిసర్వగుణాఢ్యరఘుప్రవీరనా । చెంగటనిల్చిబ్రోవుమని శ్రీహరినే
వినుతింతురాఘవా ॥ ౧౩ ॥

ఉ॥ శ్రీకరవంశజాతరఘు శేఖరభూరికృపాసముద్రనీ । భీకరనామస
ద్భజన బెబ్బులిరీతినిఁ బాఱఁదోలుదుః । ఖాకరమైనపాపశునకంబుల
నెల్లనునత్యుదగ్రతల్ । ప్రాకటమొప్పనీకృపకుఁ బాత్రునిఁ జేయుమున
న్నుఁ రాఘవా ॥ ౧౪ ॥

ఉ॥ [illegible]ాసునుకాసుకాసుయము గాలజలంబుల గీతిజేర్చుచున్ । వీసముధర్మ
మైనకడువేడ్కనొనర్పక దుష్టచిత్తులై । వాసవశంకరప్రభృతివర్ణితది
వ్యపదారవిందనీ। భాసురమైననామమును బల్కటకొల్లరదేమొ రాఘ
వా ॥ ౧౫ ॥

ఉ॥ శ్రీమహిళామనోహర విశేషముగానినువేడఁజాలనే । కాములనొంద
జాలభవబంధములెప్పుడువీడునోకదా । శ్యామలసుందరాంగముని స
న్నుతదీనశరణ్యమాధవా । నామనవాలకింపునినునమ్మితినేననిశంబురా
ఘవా ॥ ౧౬ ॥

ఉ॥ భారముదోఁచెనయ్య, భవబాధలకేనికఁ తాళనయ్య, సం । సారపయో
ధినీదుటకశక్యమటయ్య, కృపాంబురాశివై । పారములేనిదుఃఖములు
బాయఁగఁజేయఁగదయ్య మ్రొక్కెదన్ । నేరములెన్నినన్ నిలువనేర్తు
రె దేవతలైన రాఘవా ॥ ౧౭ ॥

ఉ॥ ఘోరవిషానలోగ్రమగుకుచ్ఛితబుద్ధులుగల్గకుండనీ । రేరుహపత్రనేత్ర
నినురేయిబవల్ భజియించునట్లుగాఁ । గోరెదనయ్యనిత్యమునుగుంజ
రపోషకభక్తరక్షకా । నేరములున్నగానినను నిక్కముగా దయనేలురా
ఘవా ॥ ౧౮ ॥

ఉ॥ పాతకుఁడంచునీమదిని భావనజేసెదవేమొనీవువి । ఖ్యాతివహించిమిం
చితివి కల్మషముల్ దగఁద్రుంచెదంచునీ । ఖ్యాతికిహానిజెందకనుకర్మచ
యంబులువీడునట్లుగా । నీతతినేలుకొమ్మని నెన్నకనాదురితంబు
రాఘవా ॥ ౧౯ ॥

ఉ॥ బాలుఁడవైమునీంద్రునిఁగృపారసమొప్పఁగఁబ్రోవ నెంచిదు । శ్శీలమ
హోగ్రరక్కసులశీఘ్రమునంబరిమార్చిమౌనులం । జాలసుఖింపఁజే
సియలసంయమికాంతనుబ్రోచితయ్యమే । బాలుఁడుజేసునయ్యయిది
బాలురకృత్యమటయ్యరాఘవా ॥ ౨౦ ॥

చ॥ పవనజజాంబవత్ప్రముఖబాహుబలాఢ్యులనెల్లఁగూడుకన్ । భువ
నెల్లభీతిలఁగఘోరుననీరధిపొంతఁజేరియు । త్సవగతిసేతుబంధనముసాం
తముజేసినరామమూర్తివే । యవనివిభుండుసేయఁగలఁడద్భుతకా
ర్యముదీనిరాఘవా ॥ ౨౧ ॥

ఉ॥ నీవునరణ్యసీమఁబ్రతినిత్యముమౌనుల యిండ్లకేగిల । క్ష్మీవరవారితోడ
బనిమీఱఁగమాటలఁదేలువేళలో । దేవ వరేణ్యయేమనుచుఁదెల్పుదునా
మునికోటిభాగ్య [illegible] శ్రీవరనీకృపామహిమజెప్పఁగశక్యమెనాకు
రాఘవా ॥ ౨౨ ॥

ఉ॥ పంచవటీప్రదేశమున భానుకులోత్తమ దుష్టబుద్ధితో । వంచనఁజేసి
రావణుఁడువారకసీతనుదొంగిలింపన । క్తంచరకోటినెల్లనసిధారలఁ
దుంచినరామమూర్తినా । సంచితపాపపుంజములుచయ్యనఁద్రుంచుఁ
గదయ్యరాఘవా ॥ ౨౩ ॥

ఉ॥ ఎవ్వఁడు నొక్కకోల నొగి నేసె మహాంబుధి నింకునట్లుగా । నెవ్వఁడు కోఁ
తి చేతఁ దన యిష్టమెలర్పఁగ ద్రోణపర్వతం । బివ్వనరాశిమీఁదుగను నె
ట్టులఁ జేర్పఁగఁ గల్గె లంకలో । నివ్విధ లంప మానవుల కెట్టుల సాధ్యము గ
ల్గు రాఘవా ॥ ౨౪ ॥

ఉ॥ కోఁతుల కెట్లు శక్యమగుఁ గొండలు కొండలు దెచ్చి నీటిపై । ఖ్యాతిగఁ గట్టఁ
గట్టి దశకంఠుని పట్నముఁ జేరి యంతటన్ । గోఁతలు గోసినట్లు రణకోవి
దులైన నిశాచరావళిన్ । నాతతి సంహరించుటలు అక్కట చోద్యము
గాదె రాఘవా ॥ ౨౫ ॥

ఉ॥ భానుకులాబ్ధిచంద్ర నిను భండనవీథిని రావణాదిదు । ర్దానవులెల్ల దాఁ
కితగు ధైర్యము లేక విలోలచిత్తులై । మానము ప్రాణముల్ దొలఁగి మర్ది
తులై జము పాలికేగరే । మానవకృత్యమే యిది యమానుషమైనది గాక
రాఘవా ॥ ౨౬ ॥

వారక నవ్విభీషణుఁడు వచ్చి నినున్ శరణంబు వేడినన్ । జారుమృదూక్తు
లన్నతని జయ్యనఁ బ్రోచిన నీదు కీర్తివి । స్తారము గా వెలింగె భువి సజ్జనస
న్నుత యేమి జెప్పుదున్ । కూరిమితోడ నన్ను టుల గొబ్బునఁ బ్రోవఁగదయ్య
రాఘవా ॥ ౨౭ ॥

ఉ॥ కైకవరంబు దీర్పుటకుఁ గానల కేగుమటన్న యప్పుడున్ । శ్రీకరదివ్యశీల
యగు సీతను గోల్పడి పోవునప్పుడున్ । భీకరమూర్తి లక్ష్మణుఁడు చెట్టుగ
మూర్ఛను జెందినప్పుడున్ । నీకెటులుండెనో మనసు నిర్జరసన్నుత రామ
రాఘవా ॥ ౨౮ ॥

ఉ॥ నీవు సమస్తలోకములు నిండి వెలుంగెడి దివ్యమూర్తివై । యేవిధి నందగే
హానికి నిష్టమెలర్ప సుతుండవైతివో । యేవిధి లోపమెల్ల నిను నెవ్వనిఁ గాంచ
లపోయుచుండిరో । శ్రీవనితాహృదీశ్వర విచిత్రము నీ మహిమంబు రాఘ
వా ॥ ౨౯ ॥

ఉ॥ భారతయుద్ధమందురణపండితుడైనకిరీటిమానసం । బారసినీవుబల్కిన
మహారసవాక్కులులోకమంతటన్ । దారకమై వెలుంగఁగదధర్మము
మోక్షము యర్థసిద్ధికై । భూరివివేకులాఘనిఁబొందిసుఖించెదరయ్య
రాఘవా ॥ ౩౦ ॥

ఉ॥ ఆ యమునాతటంబునను నద్భుతగానమునీవు సేయఁగాఁ । గాయజుఁ
డేయుపుష్పశరఘాతలకోర్వఁగలేకగోపికల్ । హాయనివెచ్చనూర్పు
చునునన్నలుదమ్ములు నాత్మనాథులున్ । గూయిడుచున్నగానినినుఁగూడ
గవచ్చిరినాఁడు రాఘవా ॥ ౩౧ ॥

ఉ॥ అచ్చపుభక్తితోడనినునచ్యుతకృష్ణరమామనోహరా । చెచ్చరఁబ్రోవు
మీసభనుజెప్పఁగరానియవస్థగల్గెనే । నెచ్చటఁబోవుదాననని యేడ్చుచు
ద్రౌపతినిన్నువేడఁగా । మచ్చికతోడఁబ్రోచినదిమానవకృత్యమెచూడ
రాఘవా ॥ ౩౨ ॥

చే॥ అడవినిగోపబాలకులుయన్నముదెచ్చినవారిగూడుకన్ । వడివడి
గించితివివర్షశతంబులుకల్పకోటులున్ । దడయకదానధర్మములుధ్యా
నమజస్రముజేసివేడినన్ । బొడగనరానిదైవమవుభూనుతబ్రహ్మకు
నైనరాఘవా ॥ ౩౩ ॥

ఉ॥ నీముఖపద్మమున్గనుచునీమృదుభాషలనాలకింపుచున్ । నీమహనీయవే
షమునునిత్యముగన్గొనిసంతసింపుచున్ । నీమణిసౌధసీమలనునీమృదు త
ల్పములందుఁజేరఁగా । నేమితపంబుజేసెనొకొయింద్రతనూజుఁడుము
న్నురాఘవా ॥ ౩౪ ॥

ఉ॥ ఓనలినాక్షసాందిపునియొద్దనునీవుపఠించునప్పుడున్ । గానలకేట్లుబో
యితివొకట్టెలునీవెటుమోసితెచ్చితో । దీనులపాలిపెన్నిధివిదివ్యమునీ
సువిలాసమంతయున్ । నేనొకమర్త్యుఁడన్నుడువనేర్తునెనీకథలెల్లరా
ఘవా ॥ ౩౫ ॥

ఉ॥ కాలముకర్మమున్ గదియకష్టములబ్బును నెట్టివారికిన్ । శ్రీలలనేశుఁడై
నహరిచెంగటనుండియుఁబాండవోత్తముల్ । యేలనరణ్యసీమలను నె
న్నఁగరానియవస్థ జెందిరో । కాలముకర్మముల్ జనవె కావవెనన్నఁగ నీ
వు రాఘవా ॥ ౩౬ ॥

ఉ॥ గోపికలెల్లనీరములఁ గ్రుంకులిడన్ గనివారివస్త్రముల్ । యేపగదిన్
హరించితివొ యెప్పుడు జేరితొ పొన్నచెట్టుపై । తాపమునొందియాస
తులు దాశరథీ కరుణించ రాయనన్ । గోపముమానివారలకుఁగోకలొ
సంగవెనీవు రాఘవా ॥ ౩౭ ॥

ఉ॥ పూతనబాలఘాతిని విభూతిదలిర్పఁగవచ్చి నీపయిన్ । జేతులుజాఁచియె
త్తుకొని శీఘ్రముగాఁదన నైల్యక్షీరముల్ । బ్రీతినొసంగ దానవిని పింఛమ
డంచి పరేతనాయకున్ । ఖ్యాతిగ [illegible]ంపితివి గ్రక్కున నీమహిమేమొ
రాఘవా ॥ ౩౮ ॥

చారుసువర్ణరత్నమయసౌధవితానవిరాజమానమౌ । ద్వారక నెట్లు
నీరధిని దైత్యకులాంతక నీవుముంచితో । కూరిమి నెల్లబోవిడచి గోపస
మూహము బాసి కానలో । శ్రీరమణీశ నీవెటుల జేరఁగఁబోయితొ మున్ను
రాఘవా ॥ ౩౯ ॥

చ॥ ఎటువలెనున్న కౌరవుల కెట్టివినాశము ప్రాప్తమాయెనో । యెటువలె
పాండవోత్తములకెట్టిమహోన్నత రాజ్యమబ్బెనో । యెటువలెనున్న
యాదవులు యేమి నెపంబునఁగూలిపోయిరో । పటుతరమైన నీమహిమ
బ్రహ్మకలంఘ్యము చూవె రాఘవా ॥ ౪౦ ॥

చ॥ నినుపరమేశ్వరుండనుచు నీరజగర్భుఁడు తానెఱింగియున్ । వనమున నీవు
గ్రుమ్మరఁగ వచ్చియు గోవుల గోపబాలురన్ । ఘనగుహలోన దాచుట
యుఁగన్గొని నీవు తదీయరూపముల్ । వనరుహనాభ దాల్చినదివర్ణనసే
యఁగ నేర రాఘవా ॥ ౪౧ ॥

ఉ॥ నీతిపరుండు దుష్టగణనిగ్రహుఁ డుజ్జ్వలవీర్యవిక్రమో। పేతుఁడు ధర్మనంద
నుడు ప్రీతిజనింపఁగఁ జూదమాడి విఖ్యాతి దొరంగి కంకుఁడనఁ గష్టము లొం
దడె మత్స్యపీటిలో । శ్రీతరుణీశ నీవపుడు జేసిన మేలిది చూడ రాఘ
వా ॥ ౪౨ ॥

ఉ॥ ఆపదమీఁద నాపదలు యడ్డము లేకను వచ్చి క్రమ్మినన్ । శ్రీపతి నీదు సద్భ
జన జేసినమాత్ర నెదొల్గి పోయిసం । తాపము లెల్ల మానుభవ తాపవి
ఖండన భక్తరక్షణా । భూపకులాగ్రగణ్య పరిపూర్ణ కృపాయుత చిత్త
రాఘవా ॥ ౪౩ ॥

చ॥ కులిశమువంటి నీభజన కొండలవంటి సమస్తపాపము । న్నిలబడఁ గూల జే
యు నిక నెంత మహాత్మ్యము దాన నున్నదో । పలుమఱు నాదు జిహ్వ నినుఁ
బాయక బల్కుచునుండు నట్లుగా । సలలితమైన నీదు కృప చాలఁగ నుంచఁ
గదయ్య రాఘవా ॥ ౪౪ ॥

ఉ॥ భక్తజనప్రపోష రిపుభంజన కేశవ కృష్ణ నిన్ను నా । శక్తి కొలంది
దను సర్వజగంబుల నెంచిచూచినన్ । భక్తుల నేలు దైవమవు పన్నగతల్ప
క నీవటంచు వే । దోక్తముగా వచించెదను యున్న తెఱంగిది గాన రాఘ
వా ॥ ౪౫ ॥

ఉ॥ ఏవిభు పాదపంకజము లిచ్చు మహోన్నత దివ్యసంపదల్ । యేవిభు ది
వ్యనామమహిమెన్నఁగఁ జాలరు పద్మజాదులున్ । యేవిభు సచ్చరిత్రము
లుయీభువనంబుల కెల్ల తారకం। బావిభు భక్తిఁ గొల్చెదన పారకృపన్న
నుబ్రోవ రాఘవా ॥ ౪౬ ॥

ఉ॥ అన్నమొసంగనీవె తురగాదిచయంబుల నివ్వనీవె స । త్యున్నత మోక్ష
సౌఖ్యముల నొప్పుగ భక్తులకిచ్చుటీవె వి । ద్వన్నుత లోకనాథ నినువంటి జ
గత్ప్రభు నాశ్రయించినన్ । యెన్నటికైనఁ బ్రోతువని యెంచితి నామది
లోన రాఘవా ॥ ౪౭ ॥

చ|| కరిమొఱవింటివంచుమునికాంతను వేగమె బ్రోచితంచును । స్థిరముగనుత్తరాత్మజునిఁ జెచ్చెరరక్షణజేసితంచుభీ । కరుఁడగురావణానుజునిగ్రక్కున నేలితటంచునిన్ను నే । నరవరలేక వేఁడెదనహర్నిశమున్ మదిలోనరాఘవా ॥ ౪౮ ।

చ|| పతితుఁడఁగ్రూరమానసుఁడఁబాపములెన్నొ యొనర్చినాఁడనీ। పతికరుణాంబురాశివిమహాగుణశాలివిభక్తకోటికిన్ । సతతముకల్పవృక్షమవు చయ్యననామొఱనాలకించి శ్రీ । సతిహృదయాబ్జమిత్రరఘుసత్తమ వేగమె బ్రోవురాఘవా ॥ ౪౯ ॥

చ|| హలకులిశాంకుశధ్వజమహాశుభరేఖలతోడమించునీ । విలసితపాదపద్మములు వేడ్కమనంబులగోపసుందరుల్ । పలుమఱుఁగాంచికాంచిని నుఁబాడియుఁగూడియుఁదన్విదీరకన్ । గలవరమొందవారలనుకౌఁగిటఁజేర్చఁగలేదె రాఘవా ॥ ౫౦ ॥

ఉ|| తారకమైననీకథలధన్యతఁజెందుటెఱింగిగొందఱే । సారవిహీనసంసృతినిచాలఁగనమ్మివిమోహితాత్ములై । దారసుతాదిబంధములతద్దయుఁజిక్కిదురంతకాంక్షచే । భూరివిపద్దశన్బడుచుఁబొక్కుచునుండెదరయ్యరాఘవా ॥ ౫౧ ॥

ఉ|| ఆపదగల్గువేళమఱియన్నముకై వెతనొందువేళదు । ష్పాపములాచరించిమెడఁబాయనికష్టములొందువేళసం । తాపదదుర్గతింబడుచుఁదల్లడమొందఁగృశించువేళనో । తాపసవేషయంచునినుఁదల్చిన సౌఖ్యములబ్బు రాఘవా ॥ ౫౨ ॥

ఉ|| కాలముదీరినన్ధనముకాంచనరత్నవిభూషణావళుల్ । మేలుగృహంబులున్నొకనిమేషములోపలజాఱిపోయెడుః । కాలయమైనయాపదలుగ్రమ్మినశింపుదురయ్యమానవుల్ । శ్రీలలనేశకౌరవులుశీఘ్రములోనెటులైరి రాఘవా ॥ ౫౩ ॥

చ॥ బ్రతికినకాలమెల్లకఘుపారఁగ మెక్కుచుదుష్టమానవుల్ । పతితపువాక్యముల్వినుచుఁబల్కుచునిక్కుచునీల్గుచున్మహా। వితరణమొప్పఁగాహితులవేడ్కనుబిల్చుచుసంతసింపుచున్ । గతిదెలియంగనేరరదెకాలుఁడుబిల్చునటంచురాఘవా ॥ ౫౪ ॥

ఉ॥ కంజదళాయతాక్ష, రిపుఖండన, దివ్యపదారవిందనీ । మంజులభాషలన్వినుచుమాధవకృష్ణయటంచుఁబిల్చుచున్ । రంజనమొప్పగోపికలు, రాసవిహారముసేయునప్పుడా । కంజభవాదులెల్లనినుఁగన్గొనుచుండిరి మింటరాఘవా ॥ ౫౫ ॥

ఉ॥ ఇట్టిదినీస్వరూపమనియెవ్వరెఱింగిరి ముజ్జగంబులన్ । బట్టివటంచుఁగొందఱునుపట్టివధించెదవంచుకొందఱున్। అట్టితలంచిరయ్యనినుయజ్ఞభుజనాభుఁడవంచునొక్కరున్। గట్టిగఁజెప్పిరెరిరిపుఖండననీమహిమేమొరాఘవా ॥ ౫౬ ॥

చ॥ సిరులొసగంగఁదల్చినను శ్రీమహాలక్ష్మియునీకులేదెదు । ర్భరతరదీయాపదలుబాపఁగఁగౌరినశక్తిలేదెనా। దురితముల్లెల్లబాపఁగనుదోఁచిననీపురియుండలేదెశ్రీ । కరకరుణాసముద్రనను గాచుటనీకెదిలేదురాఘవా ॥ ౫౭ ॥

ఉ॥ శ్రీకరయిందిరారమణశ్రీహరికృష్ణముకుందమాధవా । భీకరదైత్యసంహారణభీమపరాక్రమభక్తవత్సలా । గోకులరత్ననందసుతకోమలదేహసురేంద్రనాయకా । నీకధికుల్సముల్గలరెనిక్కముగాభువిలోన రాఘవా ॥ ౫౮ ॥

చ॥ బలిమినిదండుగల్గొనఁగబాధలుసేయుటగాదురత్నసం । కలితగృహంబులన్విడచికానలకేగుమటంచుగాదునీ। సలలితదివ్యనామమొకసారిజపింపుమటన్నమానవుల్ । బలుకరదేమిపాపమొకొపార్థివసన్నుతరామరాఘవా ॥ ౫౯ ॥

ఉ॥ కానలకేగివానినయికాయముస్రుక్కఁజేసినీపద । ధ్యానముసేయఁ
జాలుదుసెతద్దయునామొఱనాలకింపుమీ । దీనులపాలిపెన్నిధివిదీనజ
నావననీవుగాకనా । మానసనైల్యమెంచకనుమానకబ్రోవుమునన్ను
రాఘవా ॥ ౬౦ ॥

ఉ॥ నాకుధనంబునీవెనినునమ్మితినాహృదయంబులోననే । నాకులమొందనే
లహరియచ్యుతబ్రోవుమటంచువేడినన్ । నీకుకరుంగదేమనసునిక్కము
గాదయలేనివాఁడవా । శ్రీకరభక్తపోషరఘుశేఖరనీకృపఁజూపురాఘ
వా ॥ ౬౧. ॥

ఉ॥ మాధవకృష్ణకేశవరమాధిపదీనశరణ్యవామనా । శ్రీధరచక్రపాణినర
సింహజనార్దనకంసమర్దనా । సాధుమనోవిహారభవసంతరణైకపదా
రవిందల । శ్రీధవవాసుదేవనినుమిక్కిలినేవినుతింతురాఘవావా॥౬౨॥

జేస్తినుఁదలపోయభక్తులకునిత్యముకష్టములిచ్చిదుష్టవ । ర్తనలమెలంగువా
రలకుద్రవ్యసుఖంబులనబ్బఁజేయనీ । మననెటులోర్చెనయ్యబుధమాన
సమందిరదివ్యసుందరా । మనసిజకోటివేషకృపమానుటధర్మమెనీకురా
ఘవా ॥ ౬౩ ॥

చ॥ అతిశయకోర్కెలేమనినుహాయిగదల్చుచునుందునట్లుగా । మతికృపసే
యుమింకననుమానములేటికిరామచంద్రనీ । వతికఠినంబుసేయుటకు
నర్హుఁడఁగాననిమెంచుమిత్తఱిన్ । సతతమునీపదద్వయముచాలఁగనమి
తిగానరాఘవా ॥ ౬౪ ॥

చ॥ కలిమిగలంతకాలమునుగాంచనచేలునిచింతసేయకన్ । గలిమికిహాని
మైనతఱిఁగంచదశాతుయటంచుమ్రొక్కుచున్ । జలముమదంబువీడక
నుసాహసకృత్యములెల్లసేయుచున్ । గలియుగమందుమానవులుకాల
ముబుచ్చెదరిట్లురాఘవా ॥ ౬౫ ॥

ఉ॥ కృపణుఁడనైనఁ గానియతికోపమదాంధుఁడనైనఁ గానియే । నెపమున
నైనఁ గానినినునిక్కముగా మదినమ్మినాఁడనీ। యపరిమితప్రభావమునున
బ్జభవాదులు గానలేరునా।తపమునకాత్మ మెచ్చిననుతద్దయుఁ బ్రోవఁగ
దయ్య రాఘవా ॥ ౬౬ ॥

చ॥ జరిగెడు కాలమందుకనుసన్నలనా నెటువంటికార్యముల్ । పరువుకుపా
నిమ్మైనతతిఁబల్కరుబ్రహ్మకునైన నెవ్వరున్ । స్థిరమనినమ్మరాదుబ
హుశీఘ్రముగాసిరివచ్చుఁబోవునీ । కరుణగలంత కాలమును గాంచనమా
శిలమైనరాఘవా ॥ ౬౭ ॥

చ॥ మరణపువేళనీస్మరణమాటికిఁగల్గునొగల్గకుండునో। పరమపవిత్రమైసు
జనభాజనమైవిలసిల్లునీమహాసు రుచిరదివ్యనామమును సుస్థిరతన్ వ.చి
యించునట్లునీ । గురుకృపనాపయిన్ బరపికూర్మినిబ్రోవుమునన్నురా
ఘవా ॥ ౬౮ ॥

ఉ॥ లోకములెల్లనీకడుపులోననిముడ్చుకజీవకోటికిన్ । బ్రాకటపె
వమయి పంకజనాభ వెలుంగుచుండినీ । వేకరణిన్నయోధ్యనపుడేమహ
నీయవిలాసరూపమున్ । శ్రీకర మొప్పఁదాల్చితివొ చెప్పఁగశక్యమెనా
కు రాఘవా ॥ ౬౯ ॥

ఉ॥ మానవజన్మమందుననుమానములేకనుగల్గుదుఃఖముల్ । దానికిమందు
నీభజన దప్పమతేమియుఁదోఁచలేదునీ। ధ్యానసుఖంబహర్నిశమ్ముదై
త్యకులాంతకనాకొసంగినేఁ । గానకఁ జేసినట్టికలికల్మషముల్ హరి
యింపు రాఘవా ॥ ౭౦ ॥

ఉ॥ ఇమ్ముగనీవుసంపదలనిష్టమొలర్పనొసంగుచుండలో । కమ్మున నెల్లవార
లిదిగానక దా మొకగర్తలంచు డెం । దమ్ముల నెంచివ్యర్థులయి దానగృ
శించెవరయ్యనిన్నుభా । వమ్ములవేడినన్ గలుగవా యపియద్భుతము
ప్ప రాఘవా ॥ ౭౧ ॥

చ॥ నినువినఁగోరుకర్ణములునీపదసేవకుఁబూనుహస్తముల్ । నినుఁదలపో
యుసౌహృదమునీఘనగేహముకేగుపాదముల్ । నినువినుతించుజిహ్వ
యునునిన్నుఁగనుంగొనునేత్రయుగ్మముం । వనరుహనాభయివ్విగద
వారకసార్థకమౌనురాఘవా ॥ ౭౨ ॥

ఉ॥ నేనుసమస్తపాపములునిశ్చయమొప్పఁగఁజేసినాఁడనీ । వేనరకంబునం
దిడఁగనెంచితివో రఘువంశపుంగవా । యానరకంబులెంతటివియాక
లుషంబులకెట్లుజాలునీ । ధ్యానమొసంగనన్నికనుతప్పకఁబ్రోవుము
వేగరాఘవా ॥ ౭౩ ॥

చ॥ అవనికుచేలుఁడర్జునుఁడుయాద్రుపదాత్మజగోపసుందరుల్ ।ధ్రువుఁడు
యశోదదేవకియుదుర్మదుఁడైనయజామిళుండునీ । భవనముజేరినిన్నె
పుడుబాయకనుండుటకేమినోచిరో । సవనసురక్షనీకరుణచాలఁగఁజెం
దిరివారురాఘవా ॥ ౭౪ ॥

ఎక్కడిపుత్రులాత్మసతియెవ్వరికెవ్వరొ లెక్కసేయఁగా। నిక్కపుసం
తకూటమనినిశ్చయబుద్ధినెఱుంగలేకనే। నెక్కడిమోహపాశములనివ్వి
ధిఁజిక్కితిపోముకుందనీ । చక్కికినెట్లుజేరుదునుశాశ్వతసౌఖ్యముగల్గ
రాఘవా ॥ ౭౫ ॥

ఉ॥ జీవమునుండుదాఁకభువిఁజెప్పఁగరానిసమస్తబాధలు ।న్నావలఁగాలు
బాధలునుయంతటజన్మమునొందుబాధలుం । మేవిధిదేహికిఁగలుగు
హెచ్చగుసౌఖ్యమునిన్నుదల్పకం । భూవలయంబునందికనుబుట్టఁగ
నివ్వకునన్నురాఘవా ॥ ౭౬ ॥

ఉ॥ సన్నుతనీలదేహమునిజాలవిలోలవిశాలధైర్యసం । పన్నవిదేహరాజ
సుతభావితదివ్యపదారవిందయా । పన్నసురక్షకృష్ణభవబంధవిమో
చనమోహనాంగనా । విన్నపమాలకించికడువేడ్కనుబ్రోవుమునన్ను
రాఘవా ॥ ౭౭ ॥

ఉ॥ నీకళ్యాణగుణంబు లెన్నటికి నేనిక్కంబు గావిందునో । నీకారుణ్యవిశే
షమెన్నటికి నేనిక్కంబు గాఁగాంతునో । యేకాంతంబున నీదురూప
మనిశం బేరీతిచింతింతునో । శ్రీకాంతాధిపగోపికారమణ నీచిత్తంబికఁ
రాఘవా ॥ ౭౮ ॥

ఉ॥ మాటలుదోఁచ లేదు నవమన్మథ మన్మథపద్మజార్చితా । హాటకచేలది
వ్యమణిహారవిభూషణశ్రీనివాసపా । పాటవిహవ్యవాహనసుబాహు
విఖండనమౌనిమండనా । తాటకిప్రాణసంహరణ దాశరథే యెటుసే
తు రాఘవా ॥ ౭౯ ॥

చ॥ సనకసనందనాదిమునిసత్తములెల్లను నీపదాబ్జముల్ । మనములచింతఁ
జేసి బహుమాన్యతనొందిరి లోకమందు నన్ । వనజభవుండుగాని మఱి
వాసవశంకరులవ్వరైననీ । ఘనపదచింత సేయక నుగల్ల దునిత్యవిభూతి
రాఘవా ॥ ౮౦ ॥

ఉ॥ పన్నగరాజతల్పకకృపాపరిపూర్ణరమామనోహరా । నిన్నుభ
జన్ గలుగునిశ్చలతత్వసుబోధభాగ్యముల్ । మన్ననవీడబోఁకు నినుమా
ససమందునమఱ్వనెప్పుడున్ । గన్నడసేయఁబోకు త్రిజగన్నుతదీనశర
ణ్యా రాఘవా ॥ ౮౧ ॥

ఉ॥ భాగ్యము నీపదద్వయము బాయక చింతనసేయు టేనుని । భాగ్యముని
న్నుఁదల్పకకృపారహితంబుగనుండు టేనుసా । భాగ్యము నీదునామము
నపారముగా భజియించు టేనుదా । భాగ్యముకామలోభము లెభాను
కులాబ్ధిశశాంక రాఘవా ॥ ౮౨ ॥

ఉ॥ నీకునశక్యమెయ్యది యొనీరజనేత్ర సమస్తలోకముల్ । పీఁకనుగల్గుఁజేయు
కము వేడ్కను బెంపనణంపకర్తవై । యేకతఁ దేజరిల్లెదవు యీశ్వర నీశర
ణంబు వేఁడెదన్ । బ్రాకటమొప్పఁబ్రోవుమిఁక భానుకులోత్తమ నన్ను
రాఘవా ॥ ౮౩ ॥

చ॥ కలిబలమయ్యె సజ్జనని కాయము నెట్టులఁ బ్రోవ నెంచితో । చలమును కుచ్ఛితంబును నసత్యము వంచన పెంపుఁ జెందె భూ । వలయము నెల్లగాఁ చినను వారక బొంకులు చాలమించెనీ । సులలితమైన వేషమును జూపిన మే లగు నాకు రాఘవా ॥ ౮౮ ॥

ఉ॥ శీలము లేనె లేదు పరిశీలన యంతకు మున్నె సున్నవా । చాలత గర్వముక్ గపటసఖ్యము చాలఁ గమించెనంతటన్ । శ్రీలలనేశ నీదు పద సేవకవర్గము నెట్లు గాచెదో । కాలవిపర్యయంబిటుల గానఁగ వచ్చెఁ గదయ్య రాఘవా ॥ ౮౯ ॥

ఉ॥ ఏసుకృతఘ్నుఁ డంచు మది నెన్నక నీ మహనీయ సత్కృపా । ధీనమున న్నుఁ జేసి కదు దీనుని గా మది నెంచి భక్తిసు । జ్ఞానపథంబు గన్పరచి కాలుని బాధల జెందనీయకన్ । మానిత దివ్యవేష రిపుమర్దన బ్రోవుము నన్ను రాఘవా ॥ ౯౦ ॥

జే॥ జననము నొందుచున్ మరలఁ జచ్చుచుఁ బుట్టుచు నుండునట్లు గా । వనజదళాయతాక్ష నను వంతలఁ బెట్టకు నీకు మ్రొక్కెదన్ । దినమొక యేఁడుగా నుకదు దీర్ఘపు కాలము నెట్లు ద్రోతునీ । ఘనపద చింత నామృతముఁ గ్రుక్కనఁ గ్రోలగనిమ్ము రాఘవా ॥ ౯౧ ॥

ఉ॥ ఎన్నటికైన నొక్కదిన మెచ్చట నో మృతి నిశ్చయంబు వి । ద్వన్నుత మోక్షదాయక విధాతృ నియాజ్ఞ యలంఘ్యమయ్యెనా । విన్నపమాలకింపు రఘువీర నినున్ శరణంబు వేడెదన్ । జిన్నిముకుంద నీమ పద సేవయొ సంగుము నాకు రాఘవా ॥౯౨ ॥

ఉ॥ కాలము వ్యర్థమాయెఁ గలకాలము దుఃఖములాయె భక్తియే । కాలము లేక పోయెఁ గదు కష్టము లెప్పుడు జెందనాయెనా । కాలుని కేమి జెప్పుదును కాంచనచేల నినున్ భజింపకన్ । జాలును సంసృతీఫలము జన్మఫలంబును నాకు రాఘవా॥౯౩॥

ఉ॥ నీరదనీలదేహరజనీచరకాననహవ్యవాహ, పం। కేరుహపత్రనేత్ర,ని
నుకేవలభక్తినిసంస్మరింపక౯ ।దారుణపాపకృత్యములుధైర్యమెలర్పఁ
గనేనొనర్చితి౯ । భూరికృపాసముద్రననుఁబ్రోచుటకెవ్వరుదిక్కు రా
ఘవా॥౯౦॥

చ॥ అతులితతీవ్రపాపమహాదబ్ధినిమగ్నుఁడనైననన్ను,శ్రీ।పతికరుణించిబ్రో
వుమనిపంకజనాభకరంబు వేడెద౯ । బతితులపాలిదిక్కువరుభక్తజ
నావననీవుగాకనీ । క్షతికరుణాసముద్రుఁడవటంచును నమ్మితినిన్ను
రాఘవా॥౯౧॥

ఉ॥ వచ్చుటరాకమానవెటువంటిమహాపదలైనగానిని । న్నచ్చుపడక౯భ
జింపుచునహర్నిశముక౯ నినుబూజసేయుచు౯ । మచ్చికతోడకృష్ణనప
మన్మథమన్మథబ్రోవుమంచునే । చెచ్చరభక్తిసల్పునటుజేయుముమ్రొ
క్కెదనీకురాఘవా।౯౨॥

ఉ॥ తరణికులేశనీదుపదదాస్యమె జీవనమంచునమ్మినీ।గురుకృపఁగోరి
కృష్ణననుగూరిమితోడుతఁబ్రోవకున్ననీ । చరణములానసేవిదువసజ్జనస
న్నుతరావణాంతకా । పరమపవిత్రకేశవయపారకృపారసచిత్త రా
ఘవా॥౯౩॥

చ॥ ధరణిజహృన్నివాస ఫణితల్పకకృష్ణముకుందకేశవా । నరసఖసుంద
రాంగకరుణారసశోభితపద్మనేత్రభీ । కరదనుజాటవీదహనకంసవి
దారణశత్రుభీషణా । నిరుపమవేషనామదినిల్చిననుంగడతేర్పు రా
ఘవా ॥౯౪ ॥

చ॥ అనుపమరాజ్యభోగములహర్నిశముక్౯గలిగున్ననేమినీ । ఘనతరది
వ్యనామరుచిగానివారికిజన్మదుఃఖముల్ । వెనుకొనిదీఱవెన్నటికివేమ
ఱునేశరణంబువేడెద౯ । వనజదళాక్షనీదుపదవారిజయుగ్మముజూపు
రాఘవా ॥ ౯౫ ॥

ఉ॥ ఎవ్వరికేమియిచ్చెదనునీయిసుమంతపణంబులోననే । సెవ్వరివేడుకొందునిక నెంతనిజెప్పుదునామనోవ్యథల్ । జవ్వనిలక్ష్మిదేవికిటుజాలిమనంబునలేకపోయెనో । యివ్వనితాశిరోమణికినందఱునొక్కటిగాదె రాఘవా ॥ ౯౬ ॥

ఉ॥ కాయములోనిసత్వమువకావకలైననుగానిగూటికై । పాయనికష్టముల్పడుచుఁబాపులగొల్చుచుచింతనొందుచున్ । హేయపుజీవనంబెకడుహెచ్చగనెంచుచుదిక్కులేకనీ। పాయనుదాటలేనినను మానకబ్రోవఁగదయ్యరాఘవా ॥ ౯౭ ॥

చ॥ ధురితములెన్నినీమదికిదోఁచిననేనెటుబోవువాఁడను । ర్భరకలుషాంధకారమునుబాఁపగనెవ్వరుదిక్కునాకుశ్రీ। కరరవివంశమండనయఖండపరాక్రమజానకీశనీ। కరుణకుపాత్రుఁడన్ మనవిగైకొనిబ్రోవుము రాఘవా ॥ ౯౮ ॥

రతమురామచంద్రపదనీరజముల్ మదిలోనగాంచుచున్ । సరసిజనాభకృష్ణసురసన్నుతదీనశరణ్యయంచును । స్థిరమతిఁబల్కుచుండునటుజేసినచాలుమహేంద్రసంపదల్ । గురుతరదివ్యభోగములుగొబ్బునఁగల్గినయట్లురాఘవా ॥ ౯౯ ॥

॥ ధరవరగంటిశేషగిరిదాసునకున్ హనుమాంబదేవికిన్ ।బరగఁదనూభవుండుహరిభక్తుఁడువేంకటనాథదాసుఁడీ । వరశతకంబొనర్చెబుధవర్యులకెల్లనుసంతసంబుగా। హరిదురితంబుబాపునుయఖండకృ రాఘవా ॥ ౧౦౦ ॥

✻స్వస్త్యస్తు.✻

13342